# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 4 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 4


## రేషన్ షాపులలో ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలి

బీజేపీ నాయకులు

కేంద్ర నిధులతోనే సన్న బియ్యం



2

# లబ్ధిదారులకు నాణ్యమైన సన్నబియ్యం అందజేస్తున్నాం

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**రామారెడ్డి ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి)** లబ్ధిదారులకు నాణ్యమైన సన్నబియాన్ని చౌక ధార దుకాణాల ద్వారా అందజేస్తున్నామని గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. రామారెడ్డి మండల కేంద్రంలో చౌక ధార దుకాణంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 47% సన్నబియ్యాన్ని పంపిణీ చేశామని, రామారెడ్డి లో 70% పంపిణీ పూర్తయిందని తెలిపారు. లబ్దదారులతో నేరుగా మాట్లాడామని, సన్న బియ్యం పంపిణీ పట్ల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.రేషన్ షాపులో నాణ్యత, తూకంలో వ్యత్యాసం ఉంటే వెంటనే సివిల్ సప్లై అధికారులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సంజయ్ కుమార్, డిపిఓ మురళి, డి ఎల్ పి ఓ శ్రీనివాస్, ఎమ్మార్వో ఉమలత, ఎంపీడీవో తిరుపతి, ఆర్ ఐ రవి కాంత్, పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్, రేషన్ కోట డీలర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల పనులు

# వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**రామారెడ్డి ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో గురువారం జిల్లా కలెక్టర్ పర్యటనలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని గురువారం సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద నిర్మిస్తున్న మోడల్ హౌస్ ను పరిశీలించారు. కన్నాపూర్ తండాలో ఇందిరమ్మ ఇండ్లకు కొబ్బరికాయ కొట్టి, ముగ్గు పోశారు. పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డులో ఎరువుల తయారీని పరిశీలించారు. అనంతరం రామారెడ్డి డంపింగ్ యార్డ్ ను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. మండల కేంద్రంలో పారిశుధ్య పనులను సక్రమంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డిపిఓ మురళి, డి ఎల్ పి ఓ శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి సంజయ్ కుమార్, హౌసింగ్ పీడీ విజయ్ పాల్ రెడ్డి, డిఆర్డిఏ పిడి సురేందర్, తహసిల్దార్ ఉమా లతా, ఎంపీడీవో తిరుపతి, ఎంఈఓ ఆనంద్ రావు, ఆర్ ఐ రవికాంత్, ఏపీఓ ధర్మారెడ్డి, వ్యవసాయ అధికారిని భాను శ్రీ, ఏపీవో ప్రసన్నకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణాల్లో స్టాక్ వివరాల పట్టిక

# విధిగా ప్రదర్శించాలి

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు!



ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ , వర్ని ఏప్రిల్ 03: చౌక ధరల దుకాణాలలో స్టాక్ వివరాల పట్టికను విధిగా ప్రదర్శించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశించారు. గురువారం వర్ని మండలం జలాల్పూర్ లోని రేషన్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న తీరును పరిశీలించారు. మొత్తం ఎన్ని కుటుంబాలు ఆహార భద్రత కార్డులు కలిగి ఉన్నాయని, ఇప్పటివరకు ఎంతమందికి బియ్యం పంపిణీ పూర్తయ్యిందనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. రేషన్ దుకాణంలో  బియ్యం నిల్వలు, నాణ్యతను పరిశీలించారు. స్టాక్ వివరాల పట్టిక కనిపించక పోవడంతో కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని రేషన్ దుకాణాల్లో విధిగా స్టాక్ పట్టిక వివరాలు  ఉండేలా చర్యలు తీసుకోవాలని డీఎస్ఓ అరవింద్ రెడ్డిని ఆదేశించారు. సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు, అవకతవకలకు తావు లేకుండా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి అరవింద్ రెడ్డి, సివిల్ సప్లయిస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, డీసీఓ శ్రీనివాస్, స్థానిక అధికారులు ఉన్నారు.

# ఘనంగా దొడ్డి కొమురయ్య 98వ జయంతి

### కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర వ్యవస్థాపక సభ్యులు చెలిమేటి గంగాధర్ కురుమ



**రామారెడ్డి ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం పోసానిపేట్ గ్రామం లో దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు కృషి చేయాలని కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర వ్యవస్థాపక సభ్యులు చెలిమేటి గంగాధర్ కురుమ అన్నారు. పోసానిపేట్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో కురుమ యువ చైతన్య సమితి బీసీ, ఎస్సి ఎస్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుక ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగిస్తూ ఐక్యంగా కలిసి కృషి చేద్దామన్నారు. ఆనాడు దొడ్డి కొమురయ్య భూమి కోసం, భుక్తి కోసం, ప్రజాస్వామ్య విముక్తి కోసం తన ప్రాణాలను అర్పించిన ధీరుడు దొడ్డి కొమురయ్య 20 ఏళ్ల యువకుడిగా ఉన్నప్పుడే భూస్వామ్య వ్యతిరేక పోరాటంలో ముందుండి పోరాడి, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి తొలి అమర వీరుడిగా నిలిచారన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రలో దొడ్డి కొమురయ్య చిర స్థాయిగా నిలుస్తారు అని అన్నారు. వరంగల్ విమానాశ్రయానికి దొడ్డి కొమురయ పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.



## వేసవి సెలవుల్లో పిల్లల భద్రతపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి:

### ఎస్సై పుష్ప రాజ్

**రాజంపేట ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి)** వేసవి సెలవుల్లో పిల్లల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేకంగా శ్రద్ధ వహించాలని రాజంపేట పోలీసు శాఖ ఎస్సై పుష్ప రాజ్ సూచించారు. సెలవుల సమయంలో చెరువులు, బావులు, నీటి గుంటల వద్ద ఈతకు వెళ్లి ప్రమాదాలకు గురికాకుండా తల్లిదండ్రులు పిల్లలపై నిఘా ఉంచాలన్నారు. అలాగే, స్మార్ట్ ఫోన్ వినియోగంపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పిల్లల భద్రత కోసం అవసరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని, అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్‌కు సమాచారం అందించి పోలీసుల సహాయాన్ని పొందవచ్చని ఆయన తెలిపారు.



## అమ్మఒడి కార్యక్రమం- గర్భిణులకు వైద్య సేవలు

**రాజంపేట ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి)** రాజంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం నిర్వహించిన 'అమ్మఒడి' కార్యక్ర మంలో గర్భిణులకు వైద్య సేవలు అందించినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ విజయ మహాలక్ష్మి తెలిపారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ, గర్భిణులకు రక్త పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. రక్తహీనత నివారణ కోసం గర్భిణులు పౌష్టికాహారం తీసుకో వాలని, వైద్యుల సూచనలను పాటిస్తూ క్రమం తప్పకుండా మందులు వాడాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.



## అర్గొండ గ్రామంలో పోలీసుల అవగాహన కార్యక్రమం

**రాజంపేట ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి)** రాజంపేట పోలీస్ స్టేషన్‌కు చెందిన పీసీ 1779 ఆధ్వర్యంలో అర్గొండ గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సమస్యలు, బాల్య వివాహాలు, బాల కార్మికత్వం, సీసీ కెమెరాల ద్వారా చోరీల నియంత్రణ, సైబర్ క్రైమ్, రోడ్డు భద్రత వంటి కీలక అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఇటువంటి కార్యక్రమాలు గ్రామస్థులలో చైతన్యం పెంచడానికి దోహదపడతాయని పోలీసులు పేర్కొన్నారు. గ్రామ ప్రజలు పోలీసుల సూచనలను పాటించి సహకరించాలన్నారు.

## రేషన్ షాపులలో ప్రధాని నరేంద్ర మోడీ
# ఫోటో పెట్టాలి
### బీజేపీ నాయకులు
### కేంద్ర నిధులతోనే సన్న బియ్యం

**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ మార్చి 03** సన్న బియ్యం పథకానికి సంబంధించి మెజారిటీ ఖర్చును కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది కిలోకు 40 రూ ,చొప్పున రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం చెల్లిస్తున్న సన్న బియ్యం పంపిణీతో రేవంత్ సర్కారుపై పడే భారం 10 రూపాయలు మాత్రమేనని ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం అక్షరాల పదివేల కోట్లు ఇస్తుందని ఈ విషయాన్ని నేను నిరూపించేందుకు సిద్ధం అంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు సవాల్ విసిరుతున్నాను అలాగే ఈ పథకం అమలు నేపథ్యంలో . మేము సీఎం రేవంత్ రెడ్డి ఫోటో పెట్టొద్దని అనలేదని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో ఎందుకు పెట్టలేదని ప్రశ్నిస్తున్నాము మొన్న జరిగినటువంటి హుజూర్ నగర్ లో రాష్ట్ర ప్రభుత్వ పథకాన్ని ప్రారంభిస్తున్న సందర్భంగా అంత పెద్ద కార్యక్రమ నిర్వహించిన ఎక్కడా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పేరు ఏ తలేదని మండి పడుతున్నాం. కనీసం సన్న బియ్యం పంపిణీ పథకానికి కేంద్రం సహకరిస్తుందని ఏ ఒక్కరు కూడా చెప్పలేకపోయారు. అలాగే వడ్ల కొనుగోలు బాధ్యతను కూడా కేంద్రమే నిర్వహిస్తున్నది .వీటన్నింటినీ కాదని రాష్ట్ర ప్రభుత్వం తమదని చెప్పుకోవడంపై ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.కేవలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2800 కోట్లను చెల్లించి దేశంలో సన్న బియ్యం అందిస్తున్నామని రేవంత్ గొప్పలు కొట్టుకోవడం పై పెద్ద కొడప్గల్ బిజెపి నాయకులు మండిపడుతున్నారు. 10,000 కోట్లను ఖర్చు చేస్తున్న కేంద్రం పని తీరుపై రేవంత్ మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉంది అన్నారు. ముఖ్యంగా రేషన్ షాపులలో మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఫోటో పెట్టించాలని పెద్దకోడప్గల్ మండల తహశీల్దార్ దశరథ్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద కోడప్గల్ మండల బి.జె. వై.ఎం.మండల అధ్యక్షులు మల్లయ్యల సుభాష్, సంజీవ్ పటేల్,హన్మాండ్లు,అశోక్ పటేల్ ,తానజీ,ప్రేమ్ సింగ్ ,రాములు,వెంకట పంతులు .అశోక్,ధర్మేంద్ర,బాబులల్.నాందేవ్, పండరి, గౌరె శివ, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజంపేట తహసిల్దార్ కార్యాలయంలో అవినీతి ఆరోపణలు?

### సర్టిఫికెట్ల కోసం లంచాల ఆట ప్రజల్లో తీవ్ర అసంతృప్తి?



**రాజంపేట, ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి)** రాజంపేట తహసిల్దార్ కార్యాలయంలో అవినీతి మరియు అధికారుల నిర్లక్ష్య వైఖరిపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భూమి సంబంధిత పత్రాలు, కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం వచ్చే వారి నుంచి అధికారులు లంచాలు డిమాండ్ చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. "చేతులు తడపకుండా ఏ పనీ జరగడం లేదు అని ప్రజలు ఆరోపిస్తున్నారు. స్థానికుల వివరాల ప్రకారం, గత ప్రభుత్వ హయాంలో దేవాలయ భూములు మరియు ప్రభుత్వ భూములు అక్రమంగా కబ్జా చేయబడినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో తహసిల్దార్ కార్యాలయం నుంచి రాజకీయ ప్రముఖులకు అనుకూలంగా డమ్మీ పాస్‌బుక్కులు జారీ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం నిరుద్యోగ యువత మరియు రైతులు సర్టిఫికెట్ల కోసం కార్యాలయం చుట్టూ తిరిగినప్పటికీ, అధికారుల నిర్లక్ష్యం వల్ల సమస్యలు ఎదుర్కొంటున్నారు. రాజకీయ నేతల సిఫారసు ఉంటే కొందరికి వెంటనే సర్టిఫికెట్లు జారీ అవుతుండగా, సామాన్య ప్రజలు నెలల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. గత నాలుగు సంవత్సరాలుగా పని చేస్తున్న నాయబ్ తహసిల్దార్ సంతోష్‌పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. సర్టిఫికెట్ల విషయంలో సహకరించకపోతే సంతకం చేయనని, అవసరమైన లావాదేవీలు పూర్తయిన తర్వాతే పని జరుగుతుందని" బాధితులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా ఓల్డ్ పానీలు, కులం, ఆదాయ సర్టిఫికెట్ల జారీలో అవినీతి బాగా జరుగుతోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో నాయబ్ తహసిల్దార్ సంతోష్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని యువత మరియు రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఆరోపణలపై ఇప్పటి వరకు అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ప్రజల ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని ఉన్నతాధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. జిల్లా కలెక్టర్ ఈ విషయంపై దర్యాప్తు జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై నాయబ్ తహసిల్దార్ సంతోష్ వివరణ కోసం ప్రజా జ్యోతి రిపోర్టర్ గత వారం రోజులుగా సంప్రదించే ప్రయత్నం చేసినప్పటికీ, ఎలాంటి సమాధానం రాలేదు. దీంతో ప్రజల్లో మరింత ఆవేదన వ్యక్తమవుతోంది.

## వీర తెలంగాణ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి



**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ మార్చి 03** బిచ్కుంద మండలం దౌలత్ పూర్ గ్రామంలోని మల్లన్న మందిరం ముందు తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి ప్రదాత దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలను గ్రామ సర్పంచ్ సాయిగొండ అధ్యక్షతన జయంతి కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు. జిల్లా కమిటీ సభ్యులు. సురేష్ గొండ హాజరై మాట్లాడుతూ.... దొడ్డి కొమరయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ మరో భగత్ సింగ్ లాగా అతి చిన్న వయసుడైన 19 సంవత్సరంలో ఆంగ్లేయులను రజాకారులను ఎదిరించిన మరో పోరాటయోధుడని దొడ్డి కొమరయ్య మన కురుమ కుల బాంధవులందరికీ ఆదర్శ పోరాటయోధుడని మనమందరం దొడ్డి కొమరయ్యను ఆదర్శంగా తీసుకొని మన కుల సోదరుల ఐక్యతకై మన హక్కులకై మన కురుమ కులస్తులందరిని ఎస్టీలుగా గుర్తింపు పొందే వరకు మనమందరం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండె కల్లూరు గ్రామ మాజీ సర్పంచ్ సాయి గొండ, నాగ గొండ,మహారాజ్ ,మొగుల గొండ,హనుమంతరావు,లక్ష్మణ్, వీరేశం,గంగారం తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు రాజ్యాంగ పరిరక్షణ

# సమరసత పాదయాత్రను విజయవంతం చేయాలి

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 3.** కామారెడ్డి జిల్లా కేంద్రంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర 3వ వార్డులో డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం కామారెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గూడెం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కామారెడ్డి మండలం షాబ్దీపూర్, క్యాసంపల్లి, ఇస్రోజీవాడి, గ్రామాల్లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రతిజ్ఞ బూని వార్డులో ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కైలా శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గూడెం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంటులో అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిందని అన్నారు. కామారెడ్డి మండలం క్యాసంపల్లిగ్రామంలో కరపత్రాలు పంపిణీ చేశారు. అంబేద్కర్ గొప్పతనాన్ని చాటి చెప్పి మన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి అని కార్యక్రమంలో పాల్గొన్న వాళ్ళందరూ ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమములో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండ్ల రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కారంగుల అశోక్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి రాజా గౌడ్, మాజీ జెడ్పీటిసి నిమ్మ మోహన్ రెడ్డి, మైనార్టీ సెల్ కన్వీనర్ సిరాజ్ ఉద్దీన్, భూమాని బాలరాజ్, కొలిమి భీమ్ రెడ్డి, వార్డు మాజీ కౌన్సిలర్ లు పోదర్ల రాజు, పిడుగు మమత సాయిబాబు, కోయల్కర్ కన్నయ్య, తెజాపు ప్రసాద్, పీప్పిరి చందు, సాయిలు, కిరణ్, సత్యం, జాకీర్, జావిద్, సన్ని మహిళలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.





## సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై కొండాపూర్‌లో పోలీసుల చైతన్య కార్యక్రమం

**రాజంపేట, ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి)** రాజంపేట పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ గార్డ్ ఆఫీసర్ (%ఎ+ూ%) 459 వి. భాస్కర్ ఆధ్వర్యంలో కొండాపూర్ గ్రామంలో సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులకు సైబర్ మోసాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, దొంగతనాల గురించి సవివరంగా వివరించి, రోజువారీ జీవితంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను పోలీసులు సూచించారు. ఈ సందర్భంగా హెచ్‌జీవో భాస్కర్ మాట్లాడుతూ, "సైబర్ నేరాలు, రోడ్డు భద్రత వంటి సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంచడం ద్వారా సమాజంలో భద్రతను మెరుగుపరచవచ్చు. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించి సహకరించాలి" అని పిలుపునిచ్చారు. కొండాపూర్‌తో పాటు సమీపంలోని ఆరుగొండ గ్రామంలోనూ ఈ అవగాహన కార్యక్రమం చేపట్టారు. పోలీసులు అందించిన సమాచారం, సలహాల ద్వారా గ్రామస్థులు తమ రక్షణకు అవసరమైన జ్ఞానాన్ని పొందేందుకు ఈ సదస్సు ఉపయోగపడిందని పలువురు తెలిపారు. కొండాపూర్, ఆరుగొండలో పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు – ప్రజల్లో చైతన్యం కోసం కృషి.

## రాజంపేట కొత్త ఎమ్మార్వోకు డీలర్ల సంఘం ఘనస్వాగతం

**రాజంపేట, ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి)** రాజంపేటకు నూతనంగా నియమితులైన మండల రెవెన్యూ అధికారి (ఎమ్మార్వో) ను డీలర్ల సంఘం అధ్యక్షులు బాలరాజు రెడ్డి ఆధ్వర్యంలో స్వాగతించి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీలర్ల సంఘం సభ్యులు రాజు, ముంతాజ్, శ్రీనివాస్, శ్యామ్, సీతారాం తదితరులు పాల్గొన్నారు. రెవెన్యూ సిబ్బంది, ఇతర అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. కొత్త ఎమ్మార్వో నియామకంతో ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని, పరిపాలనలో సామర్థ్యం పెరుగుతుందని డీలర్ల సంఘం అధ్యక్షుడు బాలరాజు రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీలర్లు, అధికారులు కలిసి సమస్యలు, అవసరాలపై ఎమ్మార్వోతో చర్చించారు. రాజంపేట కొత్త ఎమ్మార్వోకు డీలర్ల సంఘం ఘన స్వాగతం తెలిపింది.





## శివాజీ విగ్రహా ఆవిష్కరణ

**ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి)** పిట్లం మండలంలోని కంబపూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ గ్రామస్థులు గురువారం ఘనంగా నిర్వహించారు. చత్రపతి శివాజీ కమిటీ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని పూలమాలలు వేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ సామ్రాజ్య స్థాపన కోసం కృషి చేసిన, పోరాడిన యోధుడు శివాజీ ఆశయాల సాధనకు యువత కృషి చేయాలని ఈ సందర్భంగా అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత యువత చత్రపతి శివాజీ అడుగు జాడల్లో నలవాలని సూచించారు. తదానంతరం గ్రామంలోని వీధి వీధిలో బైకు పై ర్యాలీ తిరుగుతూ చత్రపతి శివాజీ మహారాజ్ కి జై అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం లో హిందూ బంధువులు యువకులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి, సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి

పెద్ద కొడప్ గల్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో నీలం రుక్మిణిబాయికి సిఎం సహాయ నిధి చెక్కును,నీలాంగి మీనబాయికి కళ్యాణ లక్ష్మి చెక్కును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి అందజేశారు. ఈ కార్య క్రమంలో శ్యామప్పపటేల్ , మల్లప్పపటేల్,డాక్టర్ సంజీవ్,పీరాజి పాల్గొన్నారు.



### శివాజీ మహారాజుకు ఘన నివాళులర్పించిన

# అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ హిందూ ధర్మ రక్షణ కోసం మొఘలులను ఎదిరించి,హిందూ స్వరాజ్య స్థాపనకు తన ప్రాణాలను అర్పించారని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా నాందేవాడ శివాజీ చౌక్ లో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సందర్భంగా ఆయన మాట్లాడారు. శివాజీ మహారాజ్ వీరత్వానికి తల్లి జిజియా బాయ్ గొప్ప స్ఫూర్తి,చిన్నతనం నుంచే ఆయనను శత్రువులను ఎదిరించేలా తీర్చిదిద్దారని కొనియాడారు. మొఘలుల కాలంలో హిందువులను బానిసలుగా చేసి,మత మార్పిడులు బలవంతంగా జరిగించిన రోజుల్లో శివాజీ మహారాజ్, 17వ ఏటనే కత్తి చేతపట్టి జై భవాని అంటూ మొఘలులపై తిరుగుబాటు చేశారన్నారు. నేటి యువత అక్బర్,బాబర్,ఔరంగా జేబు, మొఘల్ చరిత్ర కంటే,ఛత్రపతి శివాజీ,వీరసావర్కర్,భగత్ సింగ్,సుభాష్ చంద్రబోస్ లాంటి మహానుభావుల చరిత్ర తెలుసుకోవాలన్నారు. హిందూ యువత మేల్కొని హిందూ ధర్మాన్ని పరిరక్షించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎర్రం సుదీర్,మాస్టర్ శంకర్,సంజయ్ పురోహిత్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన కలెక్టర్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్, ఏప్రిల్ 03 : జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్ తదితరులు ఉన్నారు.

# సన్న బియ్యం పథకం పేద ప్రజలకు వరం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి

**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ మార్చి 03** ఉచిత సన్న బియ్యం పథకం పేద ప్రజలకు వరం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి అన్నారు. పెద్ద కొడపగల్ మండలంలోని విఠల్ వాడి తండాలో చౌక ధరల దుకాణాల ద్వారా ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్నిమండల నాయకులతో కలిసి ప్రారంభించారు.మండల అధ్యక్షుడు మాట్లాడుతూ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా ఉచిత సన్న బియ్యం పంపిణీ చేపట్టినట్లు తెలిపారు.సన్నబియ్యం పథకం పేద ప్రజలకు వరంగా మారునుందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని. ప్రభుత్వం రేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా చేసిందన్నారు. ప్రతి రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ జరుగుతుందన్నారు. ప్రతి లబ్ధిదారుడు రేషన్ షాపుల్లో సన్న బియ్యాన్ని తీసుకువెళ్లాలన్నారు. ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తారని, సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదలకు మరింత లాభం చేకూరనుందన్నారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ రమేష్, మాజీ సర్పంచ్ జాగొర్ , మోహన్, శమప్పా పటేల్,మల్లప్ప పటేల్, సంజీవ్, మొగులగౌడ్, మాష్ణాజీ తదితరులు పాల్గొన్నారు.



# ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తహసిల్దార్

**రెంజల్, ఏప్రిల్ 03(ప్రజాజ్యోతి):** రెంజెల్ మండల కేంద్రంలోని దూపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక తహసిల్దార్ శ్రావన్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారుల నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి లబ్ధి పొందాలని తెలియజేశారు. ఏ గ్రేట్ వరి ధాన్యానికి 2320 రూపాయలు మరియు బి గ్రేడ్ వరి ధాన్యానికి 2300 రూపాయలు ధర ఉందని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సిబ్బందికి ప్రతి ఒక్కరు సహకరించాలని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో ఏపిఎం చిన్నయ్య, సంఘాల అధ్యక్షులు లక్ష్మీ ప్రియ,మాధవి, కార్యదర్శి పావని, గ్రామస్తులు సాయి రెడ్డి, రాములు, మహేష్ గౌడ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలోని బిజెపి సర్కార్ పాలనకు చరమగీతం పాడాలి

### కాంగ్రెస్ పార్టీ నాయకులు పంచ రెడ్డి చరణ్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** మహాత్మా గాంధీ, అంబేద్కర్ ల సిద్ధాంతాలతో కేంద్రంలోని బిజెపి సర్కార్ పాలనకు చరమగీతం పాడాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పంచ రెడ్డి చరణ్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్రలో భాగంగా జాతీయ కాంగ్రెస్ పిలుపుమేరకు ఆర్మూర్ నియోజకవర్గం లోని డొంకేశ్వర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు తొండాకూర్,దత్తాపూర్,మారంపల్లి,గంగ సాగరం గ్రామాలలో పాదయాత్రలో డొంకేశ్వర్ మండల ఇంచార్జ్ పంచరెడ్డి చరణ్ సమక్షంలో పాదయాత్ర నిర్వహించారు. ముందుగా తొండాకూర్, దత్తాపూర్, మారంపల్లి, గంగాసాగరం గ్రామాలలో పాదయాత్ర నిర్వహించి ఆయా గ్రామాలలోని మహాత్మా గాంధీ , అంబేద్కర్ విగ్రహాలతో పాటు మహనీయుల విగ్రహాలకు నివాళులర్పించి ఆయా గ్రామాలను కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయా గ్రామాల ప్రధాన కూడళ్లలో కార్యకర్తలతో ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచ రెడ్డి చరణ్ మాట్లాడుతూ జై భీమ్ జై బాబు జై సంవిధాన్ యొక్క ముఖ్య ఉద్దేశం గాంధీ, అంబేద్కర్ ఆలోచనలు ఆశయాలను ప్రతి గ్రామంలో గడపగడపకు తీసుకువెళ్లి దేశానికి అంబేద్కర్ ఆర్థిక, రాజకీయ, సమానత్వ లక్ష్యాలను గుర్తు చేయడంతో పాటు గాంధీ జి చెప్పిన సత్యం, అహింస, పరమత సహనం లాంటి సిద్ధాంతాలను ప్రజలకు చెప్పి గాంధీ అంబేద్కర్ పై బిజెపి, ఆర్ఎస్ఎస్ సంఘపరివార్ లాంటి మతతత్వ సంస్థలు చేస్తున్న విషప్రచారాన్ని తిప్పి కొట్టడం కోసమని ఆయన అన్నారు. దేశంలో పలు రాష్ట్రాలలో ప్రతిపక్ష నాయకులు అధికారంలో ఉండడం చూసి ఓర్వలేక ఆయా రాష్ట్రాలకు నిధులు నిలిపివేసి బిజెపి పాలిత రాష్ట్రాలలో భారీగా నిధులు కేటాయించిందని, ఇది పూర్తిగా ఫెడరల్ వ్యవస్థ వ్యతిరేకమని,రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ అటు ఫెడరల్ వ్యవస్థను ధ్వంసం చేయడంతో పాటు రాజ్యాంగ వ్యతిరేకంగా పలు రాష్ట్రాల ప్రభుత్వాలను అవినీతి సొమ్ము ఉపయోగించి ఎమ్మెల్యేలను అక్రమంగా కొనుగోలు చేసి ప్రభుత్వాన్ని పడగొడుతున్న నీచ చరిత్ర బిజెపిని ఆయన మండిపడ్డారు. బిజెపి ప్రభుత్వం



అధికారంలోకి వచ్చినప్పటి నుండి కేంద్ర విద్యా సంస్థలను క్షీణింప చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని,అందులో భాగంగానే కేంద్ర విద్యను కాషాయీకరణ చేసే దిశగా అడుగులు వేస్తుందని ఆయన అన్నారు. బిజెపి హయాంలో పేదవాడు మరింత పేదవాడిగా ధనికుడు మరింత ధనవంతుడిగా ఎదిగాడని, కార్పొరేట్ శక్తులకు పెద్దపీట వేసి పేదల సంపద మొత్తాన్ని కార్పొరేట్లకు ధారా దత్తం చేసింది కేంద్రంలోని బిజెపి సర్కార్ అని ఆయన అన్నారు. దేశంలో ఆర్థిక అసమానతలకు పెరిగిపోవడానికి కారణం బిజెపి అవలంబించిన కార్పొరేట్ పక్షపాత వైఖరి మాత్రమేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూమేష్ రెడ్డి, దత్తాపూర్ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమన్న , మారంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రసాద్, డొంకేశ్వర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సుమన్,గంగాధర్ ,గంగారెడ్డి,స్రవంతి, బొజాగౌడ్,సురేందర్ ,ఫరీద్ లతో పాటు ముఖ్య కాంగ్రెస్ నాయకులతో పాటు యూత్ కాంగ్రెస్,ఎన్ ఎస్ యు ఐ నాయకులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.